# సాంఘిక కార్యక్రమాల ద్వారా సువార్తనందించండి యేసును మీ స్నేహితులకు పరిచయం చేయండి.

పిల్లలకు బోధించేవారు W1b పాఠం చదివి అధ్యయనం చేయాలి.


**1. మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకోండి తద్వారా మీ సంఘంలోని సభ్యులు తమ బంధువులకు మరియు స్నేహితులకు క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వడానికి సహాయం చేయండి.**

“ప్రియమైన పరిశుద్ధాత్మ దేవా, పునరుత్థానుడు మా రక్షకుడునై యేసుక్రీస్తును మా స్నేహితులకు అందించడానికి దయచేసి నీ శక్తిని దయచేయి.

మరొక పట్టణంలో భిన్న సంస్కృతికి చెందిన ప్రజల మధ్య ఒక క్రొత్త సంస్థ స్థాపించబడడానికి దారితీసిన సంఘటన ఏమిటో అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయంలో చూడండి.



- దేవుడు అందరిని ఈ సంఘటన కొరకు సిద్ధపరుస్తున్నప్పుడు, పేతురు మరియు కొర్నేలు ఏం చేస్తున్నారు?
- కొర్నేలీ ప్రార్థిస్తున్నప్పుడు అతన్ని ఏం చేయమని దేవదూత చెప్పింది?




- కొర్నేలీ పంపించిన సైనికులు యొప్పేకు రాక ముందే అన్యజనుల ఇండ్లలోకి ప్రవేశించడానికి మరియు వారి నిషేధిత ఆహారాన్ని తినడానికి దేవుడు పేతురును సిద్ధపర్చాడు. దర్శనంలో పేతురు చూసిన విభ్రాంతికరమైన విషయమేమి?
- అపవిత్రమైన జంతువులను తినమని దేవుడు దర్శనంలో పేతురుకు చెప్పినప్పుడు, అన్ని జాతుల వారిని గౌరవించాలని పేతురు గ్రహించారు. కైసరయలోని కొర్నేలీ ఇంటికి పేతురుతోపాటు ఎవరు వెళ్ళారు?

పేతురు మరియు అతనితో నున్న వారు కైసరయలోని కొర్నేలీ ఇంటికి వచ్చినప్పుడు అక్కడ తమ కొరకు ఎవరువేచి ఉన్నట్లుగా చూశారు?

- కొర్నేలీ కుటుంబానికి మరియు స్నేహితులకు యేసును గూర్చి పేతురు చివరిగా చెప్పిన విషయమేమిటి?
- జీవదాయకమైన యేసు పునరుత్థానమును గూర్చి పేతురు ప్రకటించినప్పుడు విన్న వారందరిపై పరిశుద్ధాత్మ దిగివచ్చింది. అప్పుడు వారి మారుమనస్సుతో కూడిన విశ్వాసాన్ని మరియు పశ్చాత్తాపాన్ని పేతురు మరియు అతని జతపనివారు ఏవిధంగా నిర్ధారించారు?
- క్రొత్త విశ్వాసులు బాప్తీస్మం పొందిన తర్వాత పేతురు అక్కడ ఎంత కాలమున్నాడు?
- క్రొత్త విశ్వాసులు క్రీస్తుకు లోబడే విషయంలో స్థిరపడేదాక పేతురు మరియు అతని తోటివారు అక్కడే ఉన్నారు. అయితే పేతురు వద్ద ఖరీదైన పరికరాలు లేదా సంగీత వాయిద్యాలు ఏమైనా ఉన్నాయా? సాధారణ ప్రజలు అనుకరించలేని అతి నైపుణ్యంతో కూడిక బోధనా విధానాన్ని అతడు పాటించాడా?
- ఈ పటంలోని పొరపాటేమిటి?

*(జవాబు: పటంలో ఉన్న సువార్తీకుడు క్రొత్త విశ్వాసులు అనుకరించగలిగిన విధానంలో సువార్త ప్రకటించలేక పోయాడు. వ్యక్తి నుండి వ్యక్తికి సందేశం ప్రవహించేటట్టుగా చేయలేకపోయాడు. పేతురువలె సువార్తికులు కూడ*

*విశ్వాసులందరు అనుకరించగల పద్ధతులను పాటించినప్పుడు సువార్త మరెందరికో వ్యాపిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో యేసును గూర్చి వినగలిగేలా ప్రజలను ఆకర్షించడానికి సంగీతం కూడా ఉండడం మంచిదే కాని సంగీతమే సువార్తలో ప్రధాన అంశం కాకూడదు.)*



*“నేను కూడ సువార్త చెప్పగలను, కాని నేను చెప్పలేను. కారణం యీ గొప్ప సువార్తికుని వలె నాకు గిటార్ లేదు, అతనివలె నేను పాడలేను.”*

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటికి కొరకు కార్యక్రమాలను రూపొందించుకోండి.**

- క్రీస్తును గూర్చిన సందేశాన్ని తమ మిత్రులతోను, బంధువులతోనూ పంచుకోవడానికి విశ్వాసులు వారి గృహాలకు వెళ్ళేకార్యక్రమం తయారు చేయండి.
- యేసును గూర్చి సాక్ష్యమివ్వడం ప్రతి ఒక్కరికి సులభంగా ఉండేలా చేయగల మార్గాలను మీరు ఆలోచించేలా సహాయంచేయమని దేవున్ని అడగండి.
- ఇంకా యేసును గూర్చి వినని ప్రజలున్న చోటికి విశ్వాసులు వెళ్ళేలా ప్రణాళికలు తయారు చేయండి. దేవుడు ఎవరినైతే సువార్త వినడానికి సిద్ధపర్చాడో వారిని గూర్చి కొర్నేలీలా శ్రద్ధ తీసుకోవడానికి, తమ స్నేహితులతో సువార్తను పంచుకోవడానికి విశ్వాసులు సిద్ధపడాలి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారు చేయండి.**


సందర్భానికి మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి. ఉదాహరణకు :

అపొ.కా. 10వ అధ్యాయం నుండి పేతురు మరియు కొర్నేలీల కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

పాఠం మొదటి భాగంలో మీరు అధ్యయనం చేసిన ప్రశ్నలను అపొ.కా. 10వ అధ్యాయంలో మీరు కనుగొన్న సత్యాలను చర్చించడానికి విశ్వాసులకు సహాయం చేయండి.

- సౌవార్తీకరణ ప్రార్థనతో ప్రారంభమౌతుంది.
- సువార్తనందించే వారిని మరియు సువార్త వినేవారిని కూడా దేవుడు ముందుగా సిద్ధపరుస్తాడు గనుక పరిశుద్ధాత్మ శక్తి ద్వారా వారు పరస్పరం సరియైన విధంగా స్పందించగలుగుతారు.
- క్రైస్తవులు ఇద్దరు ముగ్గురు కలిసి లేదా చిన్న చిన్న గుంపులుగా పనిచేయాలి. యేసుగానీ ఆయన అపొస్తలులు గానీ ఎన్నడూ ఒంటరిగా ప్రయాణించలేదు.
- కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల ద్వారా సువార్త త్వరగా వ్యాపిస్తుంది.
- సువార్త ఈ విధంగా త్వరగా వ్యాపించాలంటే క్రొత్త విశ్వాసులు సులభంగా అనుకరించగల విధానంతో సువార్తనందించండి. ఉదా : పేతురు యేసును గూర్చి, ఆయన త్యాగపూరిత మరణం గూర్చి, జీవదాయకమైన పునరుత్థానం గూర్చి చాలా సరళమైన మాటలతో ఎవరైనా అనుకరించగల సులభమైన తీరులో వివరించాడు.
- క్రొత్తగా విశ్వసించినవారి పశ్చాత్తాపాన్ని విశ్వాసాన్ని బాప్తీస్మం ద్వారా నిర్ధారించండి.
- కొంత సమయం క్రొత్త విశ్వాసులతో ఉండి యేసుకు లోబడాలని బోధించి, వారిని విశ్వాసంలో స్థిరపర్చండి. ఆ ప్రాంతంలో సంఘమేది ఇంకా లేనట్టయితే ఒక సహవాస కూటాన్ని ప్రారంభించండి.

ఇంకా క్రీస్తులో నూతన జీవాన్ని కనుగొనని స్నేహితులు మరియు బంధువులను గూర్చి పేరు పేరున ప్రార్థించండి. మధ్యకాలంలో క్రీస్తు నంగీకరించిన వారి కొరకు, స్వస్థత నొందిన వారి కొరకు దేవున్ని స్తుతించండి. సాక్ష్యాలనివ్వండి.



**కంఠత వాక్యం :** అపొస్తలుల కార్యములు 16:31.

తాము సిద్ధపర్చుకొన్న అంశాలను సంఘం ముందు ప్రదర్శించమని పిల్లలనడగండి. పిల్లలు తాము ముందుగా తయారు చేసుకొన్న ప్రశ్నలను పెద్దలనడగవచ్చు.

వారంలో చేపట్టాలనుకొన్న సువార్తనందించే కార్యక్రమాలను ప్రకటించండి. ఎవరికి ఎప్పుడు క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వాలో నిర్ణయించుకోవడానికి విశ్వాసులకు సహాయం చేయండి.

తమతమ కార్యక్రమాలను నిర్ధారించుకోవడానికి కొన్ని నిముషాలు ఆగి, చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి వాటి కొరకు ప్రార్థించమని విశ్వాసులను కోరండి.

**ప్రభురాత్రి భోజనం :** పరిచయం చేయడానికి యూదులు కాని అన్యజనులతో కలసి భోజనం చేయమని దేవుడు పేతురుకు ఎలా చెప్పాడో తెలియజేయండి. పరలోకంలో క్రీస్తు వివాహ విందులో అన్ని జాతుల ప్రజలు పాల్గొంటారని వివరించండి. ఆ విందుకు సూచనగా ప్రభురాత్రి భోజనమనే విందు ఉంది. ఈ విందులో ప్రాముఖ్యమైన వ్యక్తి క్రీస్తే. ఆయనను మనం ముఖాముఖిగా చూడబోతున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net